రోడ్డు మరమ్మతు పనులు వేగవంతం

ప్రజాశక్తి - కె.గంగవరం

ఎర్రపోతవరంమెయిన్ రోడ్డులో పూడ్చిన గోతులు

ద్రాక్షారామం నుంచి యానాం వెళ్లే మెయిన్ రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు. పదేళ్లగా ఈ రోడ్డు గోతులు పడి ప్రయాణికులు ఇక్కట్లకు గురవుతున్నారు. రోడ్డుపై గోతులు పూడ్చేందుకు రూ.20 లక్షలు మంజూరైనట్లు రహదారి భవనాల శాఖ డిఇ సూర్యనారాయణ తెలిపారు. మొత్తం గోతులను పూడ్చేందుకు పనులు వేగంగా చేస్తున్నామన్నారు. ఎర్రపోతవరం బాలాంతరం మధ్య రోడ్డు బాగా పాడైందన్నారు. దీంతో ఇక్కడ గోతులు పూడ్చి ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే వారం రోజులుగా పనులు జరుగుతున్నాయని మరో రెండు మూడు రోజుల్లో పూర్తవుతాయని ఆయన 'ప్రజాశక్తి'కి తెలిపారు.

సమస్యల్లో అతిథి అధ్యాపకులు

- నేటికీ అరకొర జీతాలే శరణ్యం
- ఉద్యోగ భద్రత లేక ఆందోళన
- అర్థిక ఇబ్బందులతో సతమతం

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పదేళ్లుగా పని చేస్తున్నా రూ.10 వేలు మించి వేతనం రావడం లేదని పలువురు అతిథి అధ్యాపకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధరలు ఆకాశాన్నంటుతున్నా తమ వేతనాల్లో దశాబ్ద కాలంగా ఎటువంటి మార్పు లేదని ఆవేదన చెందుతున్నారు. శ్రమకు తగిన ఫలితం దక్కక అనేక అవస్థలు పడుతున్నారు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్, గెస్ట్ అధ్యాపకుల సమస్యలపై నిరంతరం పనిచేస్తున్న పిడిఎఫ్ ఎంఎల్‌సిలు మాత్రమే తమ సమస్యలపై గళం విప్పుతున్నారన్నారు. దీనిపై అధికార పార్టీ ఎంఎల్ఎలూ స్పందించాలని వారు కోరుతున్నారు.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 100 మంది, డిగ్రీ కాలేజీల్లో 230 మంది, ఎపి సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలల్లో 170 మంది అతిథి అధ్యాపకులు (గెస్ట్ లెక్చరర్లు) పని చేస్తున్నారు. కళాశాలల్లో అధ్యాపకుల కొరత కారణంగా 2014లో ప్రభుత్వం వీరిని నియమించింది. జూనియర్ కళాశాలల వారికి గంటకు రూ.150, డిగ్రీ వాళ్లకు రూ.200, గురుకుల పాఠశాలల్లో టిజిటిలకు రూ.141, పిజిటిలకు గంటకు రూ.161 వంతున రోజుకు ఎన్ని గంటలు బోధిస్తే అన్ని గంటల వంతున లెక్కించి గౌరవ వేతనంగా ప్రభుత్వం చెల్లిస్తోంది. ఒక్కొక్కరు నెలకు సగటున 120 నుంచి 130 గంటలు బోధిస్తున్నారు. అయితే నెల వేతనానికి పరిమితి విధించడంతో ఎన్ని ఎక్కువ గంటలు పని చేసినా పరిమిత వేతనం చెల్లించేలా నిబంధనలు విధించారు. ఆరు నెలల కితం ప్రభుత్వం డిగ్రీ, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో పని చేస్తున్న వారికి వేతనాలు పెంచి అమలు చేసింది. కాని జూనియర్ కాలేజీల్లో పని చేస్తున్న వారిని మాత్రం గాలికొదిలేసింది.

రూ.10 వేలు వేతనంతో సరి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంట్రాక్ట్ వ్యవస్థని 2012లో అప్పటి ప్రభుత్వం నిలిపేసింది. ఆ సమయంలో ఇంటర్మీడియట్ వ్యవస్థలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా అప్పటి టిడిపి ప్రభుత్వం ఈ గెస్ట్ ఫ్యాకల్టీ వ్యవస్థను తెరపైకి తెచ్చింది. విభజన అనంతరం తెలంగాణలో ఇంటర్మీడియట్ వ్యవస్థలో పనిచేసే అతిథి అధ్యాపకులకు రూ.10 వేల నుంచి వేతనాన్ని రూ.21,600కి పెంచింది. ఆ తర్వాత కాలంలో మరోసారి దీన్ని రూ.28 వేలకు పెంచింది. కాని ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం అతిథి అధ్యాపక వ్యవస్థ కొనసాగుతున్నా నాటి నుంచి నేటి వరకూ రూ.10 వేలు మాత్రమే వేతనంగా ఇస్తుంది. ఇంటర్మీడియట్ వ్యవస్థలో పనిచేసే గెస్ట్ ఫ్యాకల్టీల విషయంలో జీతాల చెల్లింపుల్లో భారీ వ్యత్యాసం కన్పిస్తోంది. జూనియర్ కళాశాలల్లో పనిచేసే అతిథి అధ్యాపకులకు రూ.10 వేలతో సరిపెడితే ఇదే వ్యవస్థలో ఉన్న బిసి వెల్ఫేర్‌లో టిజిటిలకు రూ.19 వేలు, పిజిటిలకు రూ.24 వేలు, సోషల్ వెల్ఫేర్ టిజిటిలకు రూ.19,350, పిజిటిలకు రూ.24,100, జెఎల్‌లకు రూ.26 వేలు ఇస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేసే వారికి మాత్రం రూ.57,100, పార్ట్ టైం అధ్యాపకులకు రూ.37,100, ఎంటిఎస్‌లకు రూ.57,100తో బాటు డిఎను కూడా ఇస్తున్నారు. జూనియర్ కళాశాలల్లో గెస్ట్ లెక్చరర్లకు మాత్రం పదేళ్ల క్రితం నాటి పద్ధతినే అవలంబిస్తూ గంటల ప్రాతిపదికన రూ.10వేలు మించకుండా వేతనం ఇస్తున్నారు. ఒకే వ్యవస్థలో విద్యా అర్హతలు, పనిచేసే విధానంలో సమానంగా ఉన్నప్పటికీ వేతనంలో వ్యత్యాసాలు ఉండటంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి.

సుప్రీంకోర్టు చెప్పినా...

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీం కోర్టు ఆదేశాలిచ్చినా ఇక్కడ ఇంటర్మీడియట్ వ్యవస్థలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకులకు మాత్రం కనీస వేతనం ఇవ్వకపోవడం శోచనీయమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వంలో పలువురికి వేతనాలు పెంచినా తమకు మాత్రం పెంచకుండా అన్యాయం చేసిందని విమర్శిస్తున్నారు. ఏ రోజుకైనా తమ జీవితాలను బాగు చేస్తుందని ఆశా భావంతో పని చేస్తున్నారు. ప్రస్తుత జీవన ప్రమాణాలను దృష్టిలో ఉంచుకుని తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

పెరుగుతున్న ధరలతో ఇబ్బందులు

ప్రభుత్వం జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న గెస్ట్ అధ్యాపకుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తుంది. అన్ని రకాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. పదేళ్లలో ధరలు పదిరెట్లకుపైగా పెరిగాయి. గ్యాస్, పెట్రోలు, కరెంటు ఛార్జీలు, ఆర్‌టిసి బస్సు ఛార్జీలు అదనం. ఈ నేపథ్యంలో గెస్ట్ లెక్చరర్లకు ప్రస్తుతం ఇస్తున్న వేతనానికి, పెరిగిన ధరలతో ఏమాత్రం సంబంధం లేకుండా ఉంది. దీంతో కుటుంబ పోషణ భారమైంది. ప్రభుత్వం ఇచ్చే రూ.10వేలు ఇంటి అద్దెలు, కరెంటు, ఇతర బిల్లులకే సరిపోవడం లేదు. దీంతో అప్పులు చేసి కుటుంబాలను పోషించుకోవాల్సిన పరిస్థితి దాపురించిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించాలి

అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ డిమాండ్

ప్రజాశక్తి - అమలాపురం

అంగన్‌వాడీ మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించాలని కోరుతూ అమలాపురం కలెక్టరేట్ దగ్గర శనివారం యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బి.వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో మినీ వర్కర్ల ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా ను ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణవేణి మాట్లాడుతూ దాదాపు 13 సంవత్సరాలుగా మినీ వర్కర్లగా విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఇప్పటికే అంగన్‌వాడీలు రకరకాల ఈ యాప్‌లతో తీవ్రమైన పని భారం ఎదుర్కొంటున్నారని అన్నారు. అంగన్‌వాడీలు ఈరోజు అంగన్‌వాడీ వర్కరు, హెల్పర్ పని మినీ వర్కర్ ఒక్కరే చేస్తున్నారని అన్నారు. ఆమెకి ఇచ్చే వేతనం కూడా అంగన్‌వాడీ ఆయాకి ఇచ్చే రూ.7000 మాత్రమే ఇవ్వడం చాలా అన్యాయమన్నారు. గత ప్రభుత్వ హయాంలో 42 రోజుల సమ్మె సందర్భంగా మినీ సెంటర్లను మెయిన్ సెంట్రల్ గా మారుస్తామని చెప్పి ప్రభుత్వం, అధికారులు హామీ ఇచ్చిందన్నారు. నేటికీ అమలు జరగకపోవడం దారుణమని అన్నారు. మినీ వర్కర్లకు అనారోగ్యాలకు గురైన కూడా సెలవులు లేని పరిస్థితి, మినీ వర్కర్లకు మెయిన్ వర్కర్ తో సమానంగా వేతనాలు పెంచాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ప్రమోషన్లు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే మినీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రత్నకుమారి, మహేశ్వరి, వెంకటలక్ష్మి సూర్యకళ, సుశీల, పార్వతి, దుర్గ, జై భీమ్ కళ్యాణి, దుర్గ సుబ్బలక్ష్మి, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఓటు కోసం 63 వేల మంది పట్టభద్రుల దరఖాస్తు

ప్రజాశక్తి - అమలాపురం

ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గంలో భాగమైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఈ నెల ఆరో తేదీ వరకు 63,000 మంది పట్టభద్రులు ఓటు హక్కు కొరకు దరఖాస్తులు సమర్పించారని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నందు పట్టభద్రుల ఓటర్ నమోదు తుది జాబితా ప్రచురణకు సంబంధిం చిన పురోగతి అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల నమోదు కొరకు నోటిఫికేషన్ విడుదలైన పిదప నవంబర్ 6 వరకు ఫారం-18 ద్వారా జిల్లాలో 22 మండలా లలో సుమారుగా 63,000 మంది పట్టభద్రులుగా ఆఫ్లైన్, ఆన్లైన్లో దరఖా స్తులు సమర్పించారని తెలిపారు. ఈనెల 23న ముసాయిదా జాబితాను ప్రచురిస్తారని, అదే తేదీ నుండి డిసెంబర్ 9వ తేదీ వరకు మరలా దరఖాస్తు లు స్వీకరణ తోపాటుగా మరియు క్లెయిమ్స్ అభ్యంతరాల కొరకు దరఖాస్తులను సమర్పించవచ్చునన్నారు. డిసెంబర్ 25న క్లెయిమ్స్ అభ్యంత రాల ను పరిష్కరిస్తారని, తదుపరి డిసెంబర్ 30న శాసనమండలికి సంబంధించిన పట్టభద్రుల తుది జాబితాను ప్రచురిస్తారన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పి.మదన్మోహన్రావు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరఫున డి.రాజేంద్ర బాబు, బిజెపి తరపున దూరి రాజేష్, సిపిఎం తరపున కారెం వెంకటేశ్వరరావు, బిఎస్ పి తరపున కెఎస్ఎల్ భవాని, సెక్షన్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో పాల్గొన్న అధికారులు తదితరులు

మహిళలకు చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి - అయినవిల్లి

తొత్తరమూడి గ్రామంలో శనివారం మహిళలకు న్యాయ విజ్ఞాన సదస్సుపై అవగాహనా కార్యక్రమం స్థానిక మహిళా సమైక్య కార్యాలయం వద్ద అమలా పురం సీనియర్ సివిల్ జడ్జి నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా మహిళలకు న్యాయవ్యవస్థ పై అవగాహన కల్పించారు కార్యక్రమంలో తహశీల్దార్ నాగలక్ష్మమ్మ, సర్ప ంచ్ వార జయసావిత్రి, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

80 మందికి కంటి పరీక్షలు

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

సఖినేటిపల్లి లంక లో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి 80 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. సర్పంచ్ నరసింహరాజు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. రాజమహేంద్రవరానికి చెందిన కంటి వైద్య నిపుణులు పరీక్షలు చేశారు. కార్యక్రమంలో పాస్టర్ పిల్లా రాజు, ఇంటి రాజేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



పసుపు పీతల సీడ్ నర్సరీ ఏర్పాటుకు చర్యలు

ప్రజాశక్తి - అమలాపురం, కాట్రేనికోన

కాట్రేనికోన మండలం చిర్రయానం గ్రామంలో సుమారు 5 ఎకరాల విస్తీర్ణంలో పసుపు పీతల హేచరీ (పసుపు పీతల సీడ్ నర్సరీ) కేంద్రాన్ని నెలకొల్పేందుకు చర్యలు చేపడుతున్నామనిజిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ వెల్లడించారు. శనివారం రాష్ట్ర మత్స్య శాఖ కమిషనర్ టి.డోలా శంకర్, యునైటెడ్ నేషన్స్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ప్రతినిధి సుదీప్‌లతో సమావేశం నిర్వహించి చిర్రయానాం నందు పసుపు పీతల హేచరీ నిర్వహణ తీరుతెన్నులు అమలు చర్యలపై కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు కాట్రేనికోన మండలం చిర్రయానంలో పసుపు పీతల యాచరీ ఏర్పాటుకు ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించామన్నారు. దేశవ్యాప్తంగా ఇటువంటి పసుపు పీతల హేచరి కేవలం తమిళనాడులో మాత్రమే ఉందన్నారు. అదేవిధంగా దేశంలో రెండో యూనిట్ గా కాట్రేనికోన మండలం చిర్ర యానంలో ప్రభుత్వపరంగా పసుపు పీతల హేచరీ స్థాపనకు గల అవకాశాలపై క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేసేందుకు ఉన్నత స్థాయి బృందం జిల్లాకు విచ్చేసిందని ఆయన స్పష్టం చేశారు. సుమారుగా రూ.2 కోట్ల 75 లక్షల అంచనా వ్యయంతో ఈ పసుపు పీతల హేచరీ నర్సరీని స్థాపించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ పసుపు పీతలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని అన్నారు. కార్యక్రమంలో మత్స్యశాఖ కమిషనర్ కార్యాలయం ఉన్న తాధికారి ఉష, జిల్లా మత్స్యశాఖ అధికారి ఎన్.శ్రీనివాస్, జిల్లా అటవీశాఖ అధికారి ఎంవి.ప్రసాద్ రావు, మత్స్య అభివృద్ధి అధి కారులు తదితరులు పాల్గొన్నారు.

చేపలకు పిల్లుల మేత వాడొచ్చు

కాట్రేనికోన: పిల్లుల మేతను చేపలకు మేతగా వాడవచ్చునా అనే విలేకరుల ప్రశ్నకు రైతులు పెంపకం ఖర్చు తగ్గించుకునేందుకు తక్కువ ధరలకు పిల్లులు మేత లభిస్తే చేపలకు మేతగా వాడవచ్చునని రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ టి.డోలాశంకర్ పేర్కొన్నారు. ఆక్వా సాగులో అప్పడ నిబంధనల ప్రకారం ఆక్వా గ్రేడ్ కలిగిన మేతలను మాత్రమే వాడాలని నిబంధన ఉన్నప్పటికీ కమిషనర్ పిల్లులకు, కుక్కలకు వాడే మేతలను చేపల పెంపకంలో వాడటాన్ని సమర్థించడంపై పలువురు విస్మయం వ్యక్తం చేశారు. పీతల చెరువుల రైతులతో పాటు సముద్ర తీరం వెంబడి ఉన్న పర్ర భూములు, ఉప్పు నీటి కయ్యలలో పీతల పెంపకం చేపట్టడంతో మత్స్యకారులకు ఉపాధి మెరుగు పడుతుందన్నారు. శనివారం చిర్రయానంలో జిల్లా మత్స్యశాఖ జెడి ఎన్.శ్రీనివాస్ అధ్యక్షతన పీతలు పెంపకం చెరువు రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. చిర్రయానంలో పచ్చ పీతల హేచరీకి అవసరమైన స్థలంను మత్స్యశాఖ కమిషనర్ డోలా శంకర్, జిల్లా మత్స్యశాఖ జెడి.ఎన్.శ్రీనివాస్, జిల్లా అటవీ శాఖ అధికారి ఎంవి. ప్రసాదరావు, యునైటెడ్ నేషన్స్ అభివృద్ధి ప్రోగ్రామ్ ప్రతినిధి డాక్టర్ సుదీప్ (ఢిల్లీ), బిఎస్ ప్రాజెక్టు స్టేట్ మేనేజర్ ఎన్.ఉసు స్వయంగా పరిశీలించారు. జెడి శ్రీనివాస్ మాట్లాడుతూ పీతల సాగు చేస్తున్న పల్లం, నీళ్ళరేవు, చిర్రయానం రైతులు చెన్నైయ్ రాజీవ్ గాంధీ సెంటర్ ఫర్ ఆక్వా కల్చర్ నుంచి పీతలు సీడును తెచ్చేవారని, హేచరీలో సీడు ధర రూ.12 ట్రాన్స్ పోర్ట్, ప్యాకింగ్ ఖర్చులు రూ.3 అదనంగాను ఉండేదన్నారు. ఎక్కువ దూరం ట్రాన్స్ పోర్టు చేయడం వలన 50 శాతం పీత పిల్లలు బతికేవని, పీత సీడు చెరువుకు వచ్చేసరికి రూ.50లు పడేదన్నారు. హెచరీ అందుబాబులోనికి వస్తే రూ.12లకే పీత సీడు దొరుకుతుందని, సమయం ఆదాతో పాటు, పీత పిల్లలు బతుకుదల శాతం అధికంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాగిడి నాగేశ్వరరావు, దండుప్రోలు సత్యం, అంగాని నరసింహమూర్తి, మల్లాడి అన్నవరం, పీతలు సాగు చేసే రైతులు తదితరులు ఉన్నారు.

చిర్రయానాంలో స్థల పరిశీలిస్తున్న రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ టి.డోలాశంకర్

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎఒ ఎ.కళ్యాణ్ సూర్యకుమార్

ప్రజాశక్తి - పి.గన్నవరం

ఎ.కళ్యాణ్ సూర్యకుమార్

తమ పంటను మద్దతు ధర కన్నా తక్కువకు అమ్ముకోవా ల్సిన అవసరం లేదని, పౌర సరఫ రాల సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన రైతు సేవా కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పి.గన్నవరం మండల వ్యవసాయ శాఖాధికారి ఎ.కళ్యాణ్ సూర్య కుమార్ కోరారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలో 21 రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. సాధారణ రకం క్వింటాల్ రూ.2300, గ్రేడ్ లో రకం క్వింటాల్ రూ.2320 మద్దతు ధర నిర్ణయించి ఒదన్నారు. ఇ పంట నమోదు చేసుకొని ఇకెవైసి పూర్తి అయిన రైతుల వద్ద నుంచి మాత్రమే ధాన్యం కొనుగోలు చేస్తారన్నారు. మండల పరిధిలో 6100 ఎకరాల్లో వరిసాగు చేపట్టగా 250 ఎకరాల్లో వరి కోతలు కోశారన్నారు. అల్పపీడనం ప్రభావంతో రైతులు కోతలు వాయిదా వేసుకోవాలన్నారు. కేజీ కి రూ.5 సబ్సిడీపై 1121 వరి విత్తనాలు రైతు లకు అందుబాటులో ఉంచామని ఎఒ తెలిపారు.

దేవాలయ భూముల ఆక్రమణపై చర్యలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

దేవాలయాల భూములు, ఆక్రమణలపై చర్యలు చేపట్టాలని, సిజి ఎఫ్, ఇఎఫ్ చెల్లింపులపై జిల్లా దేవాదాయశాఖ అధికారి వి.సత్యనారాయణ శనివారం సమీక్ష నిర్వహించారు. రామచం ద్రపురం దేవదాయ శాఖ తనిఖీదారు కార్యాలయంలో నిర్వహిం చిన సమావేశంలో కొత్త పేట, రామచంద్ర పురం డివిజన్ల ఆలయాల కార్యనిర్వహణాధి కారులు, ఎంఇఒలతో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో తనిఖీదారులు బాలాజీ రామ్ ప్రసాద్, పలు ఆలయాల ఈఒలు పాల్గొ న్నారు.

సమస్యలు పరిష్కరించాలని 104 ఉద్యోగుల వినతి

ప్రజాశక్తి - అంబాజీపేట

అరబిందో యాజమాన్యం నుంచి రావలసిన పిఎఫ్ ఇంక్రిమెంట్స్, ఇఎస్ఐ ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కార్యాచరణలో భాగంగా శనివారం 104 ఉద్యోగులు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సర్పంచుల సమాఖ్య అధ్యక్షురాలు మాచవరం సర్పంచ్ నాగాబత్తుల శాంతా కుమారి, నాయకులు సుబ్బారావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా 104 యూనియన్ ప్రధాన కార్యదర్శి పి త్రిమూర్తులు, డిఈఓ బి.పూర్ణేష్, డ్రైవర్ వి. రమేష్, పాల్గొన్నారు.

గుమ్మిలేరులో రోడ్డు పనుల పరిశీలన

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని గుమ్మిలేరు గ్రామ సచివాలయానికి సమీపంలో జరుగుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను టిడిపి సీనియర్ నేత ఈదల వీర్రాజు చౌదరితో కలసి శనివారం ఎంపిడిఒ, ఇంచార్జ్ డిఎల్‌పిఒ ఐ.రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ గ్రామాల్లో జరుగుతున్న సిసి రోడ్ల నిర్మాణాలలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని గుత్తేదారులకు ఆదేశించారు. గత నెలలో స్థానిక ఎంఎల్ఎ బండారు సత్యానందరావు శంకుస్థాపన చేసిన ఈ రహదారికి ఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూ.15 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణలో నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు.

రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎంపిడిఒ రాజు

ఇసుక ర్యాంపులు కేటాయించ లేదు

తహశీల్దార్ శ్రీ పల్లవి

ప్రజాశక్తి - పి.గన్నవరం

శ్రీ పల్లవి, తహశీల్దార్

పి.గన్నవరం మండల పరిధిలో ఏ విధమైన ఇసుక ర్యాంపులు ఇప్పటి వరకు కేటాయించలేదని తహశీల్దార్ శ్రీ పల్లవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆమె మాట్లాడుతూ అనధికారికంగా మండల పరిధిలో ఇసుక తీసి అక్రమం గా విక్ర యిస్తే తీసిన వారిపై, విక్రయించిన వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

జయసూర్యకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

జడ్జి నయనాల జయసూర్యను కలిసిన బార్ అసోసియేషన్ సభ్యులు

రామచంద్రపురం : ఎపి రాష్ట్ర హైకోర్టు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పోర్టు పోలియో జడ్జి జస్టిస్ నయనాల జయసూర్య శనివారం ద్రాక్షారామం విచ్చేశారు. స్థానిక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ఈ సందర్భంగా ఆయన్ని కలిశారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పిల్లి మురళీమోహన్ వెంకటరమణ, వాడ్రేవు సాయి ప్రసాద్ ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు. రామచంద్ర పురానికి అదనపు జిల్లా కోర్టు ప్రారంభోత్సవ తేదీ కోసం ఆయన్ని సంప్రదించారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం త్వరలో తెలియ చేస్తుందని న్యాయమూర్తి వారికి చెప్పారు. జయసూర్యకు స్థానిక సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేశ్వరరావు, జడ్జిలు నిజామ్ శారద, వి.నాగేశ్వరరావు నాయక్ స్వాగతం పలికారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డిఎస్ఎస్.శర్మ, పి.సత్యనారాయణ, సహాయ కార్యదర్శి సిహెచ్.వీరెడ్డి, పద్మ, డిపి.శాస్త్రి, బి.సూర్య నారాయణ పాల్గొన్నారు.

నిధుల మంజూరుకు ఎంఎల్ఎ గిడ్డి వినతి

ప్రజాశక్తి - పి.గన్నవరం

మాట్లాడుతున్న ఎంఎల్ఎ గిడ్డి

నియోజకవర్గంలో దీర్ఘకాల సమ స్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని అసెంబ్లీ సమావేశంలో శనివారం ఎంఎల్ఎ గిడ్డి సత్య నారాయణ స్పీకర్‌కు విన్నవించారు. ఉడుముడిలంక నదీపాయలపై వంతెనకు నిధులు మంజూరు చేయాలని కోరారు. వరదల సమయంలో ఎదురు బిడిం, కె.ఏనుగుపల్లిలంక, అప్పనపల్లి, శివా యలంక వంటి ప్రాంతాలలో ప్రజల అవస్థలను గుర్తించి కాజ్ వే నిర్మాణానికి నిధులు మంజూరు కోరుతూ నదీ తీర గ్రామాలు ఎక్కువగా ఉండుటచే నది కోత నివారణకు, పిచ్చిగ రివిట్ మెంట్ గ్రోయిన్ల నిర్మాణం, శిథిలావస్థకు చేరిన ఔట్ ఫాల్ స్లూయిజ్‌ల స్థానే కొత్త నిర్మాణాలకు నిధులు మంజూరు కోరుతూ అసెంబ్లీలో చర్చించారు.

ఘనంగా బాలల దినోత్సవం

ప్రజాశక్తి - అమలాపురం

పుష్పగుచ్ఛం అందుకుంటున్న డిఇఒ

స్థానిక శ్రీ వాగ్దేవి పాఠశాల్లో శనివారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యా శాఖాధికారి డాక్టర్ ఎస్‌కె.సలీమ్ బాషా జిల్లా ఉప విద్యాశాఖాధికారి జి.సూర్య ప్రకాశమ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరక్టర్ పరసా భరత్ , ప్రిన్సిపల్ డాక్టర్ శ్రిష్టి శ్రీరామ చంద్రమూర్తి, హెచ్ఎం పిచిక సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథులను సత్కరించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, వినోద కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కొత్త సర్వే నిలిపివేయాలని నిరసన

ప్రజాశక్తి- మామిడికుదురు

పాశర్లపూడి, మామిడికుదురు, గెద్దాడ, మొగలికుదురు గ్రామాల మీదుగా కోటిపల్లి నరసాపురం రైల్వే లైను ఏర్పాటుకు కొత్త సర్వేను నిలిపివేయాలంటూ ఏడు గ్రామాల ప్రజలు శనివారం అమలాపురం కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టారు. కొత్త సర్వే వద్దు పాత సర్వే ప్రకారం రైల్వే లైన్ నిర్మాణం చేపట్టాలని వారు కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కలక్టర్ కు వినతి పత్రం అందజేశారు తమ సమస్యలు విన్నవించారు.

'స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్' కోసం కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి - అమలాపురం

స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్ అమలు కోసం జిల్లా గ్రామీణ నీటి సరఫరా పారిశుధ్య విభాగం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కమిటీ ఏర్పాటు చేశామని జిల్లా గ్రామీణ నీటి సరఫరా పారిశుధ్య విభాగపు సూపరింటెండెంట్ ఇంజనీర్ సిహెచ్ఎన్‌వి.కృష్ణారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కమిటీకి జిల్లా కలెక్టర్ అధ్యక్షులుగాను, ఆర్‌డబ్ల్యూఎస్, పారిశుధ్య శాఖ కార్య నిర్వాహక ఇంజనీర్ సభ్య కార్యదర్శి గాను, జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, సభ్యులుగాను, జిల్లా గ్రామ పంచాయతీ, అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పీడీలు జిల్లా నోడల్ అధికారులు సభ్యులుగాను, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ఐసిడిఎస్ పీడీ జిల్లా విద్యాశాఖ అధికారి జిల్లా జల వనరుల శాఖ కార్యనిర్వాహక ఇంజినీరు, భూగర్భ జల శాఖ కార్యనిర్వాహక ఇంజినీరు, జిల్లా వ్యవసాయ అధికారి జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారులు సభ్యులుగా ఉంటారన్నారు. ఈనెల 19న ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం ఈ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తారన్నారు.

నేరాలు ఘోరాలు

చోరీ కేసులో ఇద్దరు అరెస్ట్

40 కాసుల బంగారం, రూ.2.70 లక్షల సొత్తు స్వాధీనం

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలోని సాగిపాడు గ్రామంలో ఈనెల 2న జరిగిన చోరీ కేసును పోలీసులు ఛేదించారు. నిందితులను అరెస్టు చేసి వారి నుంచి 40 కాసులు బంగారం, రూ.2.70 నగదును స్వాధీనం చేసుకున్నారు. గోపాలపురం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో దేవరపల్లి సిఐ బి.నాగేశ్వరనాయక్, ఎస్ఐ కె.సతీష్‌కుమార్ ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. మండలంలోని సాగిపాడు గ్రామంలో ఈనెల రెండవ తేదీ రాత్రి 7:50 గంటల ప్రాంతంలో ఇంటి యజమాని భమిడిపాటి శ్రీనివాస్ తన కూతుర్ని దించేందుకు హైదరాబాదుకు బస్సులో పయనమయ్యాడు. ఆ సమయంలో ఇంట్లో భమిడిపాటి శారద, ఆమె తల్లి గరిమెళ్ల సూర్యకాంతం ఉన్నారు. ఇదే అదునుగా భావించిన ఇద్దరు వ్యక్తులు ముసుగులు ధరించి ఇనుప రాడ్లతో ఇంట్లోకి చొరబడ్డారు. అడ్డొచ్చిన తల్లీకూతళ్లపై రాడ్లతో దాడి చేశారు. వారిని కట్టిపడేసి రూ.3.50 లక్షల నగదు, 40 కాసులు బంగారు నగలు, వెండి వస్తువులను తీసుకుని పారిపోయారు. దీనిపై భమిడిపాటి శారద ఇచ్చిన ఫిర్యాదు మేరకు గోపాలపురం పోలీసులు కేసు నమోదు చేశారు. దేవరపల్లి సిఐ బి.నాగేశ్వరనాయక్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టారు. కామవరపుకోట మండలం పాత కొండగూడెంకు చెందిన చీకట్ల సతీష్, రాజమహేంద్రవరం రూరల బొమ్మూరుకు చెందిన షేక్ అబ్దుల్ బాదుల్లా షరీఫ్, గోపాలపురం మండలం తొక్కిరెడ్డి గూడెంకు చెందిన నక్క కిషోర్‌బాబులను నిందితులుగా గుర్తించారు. వీరిలో షేక్ అబ్దుల్ బాదుల్లా షరీఫ్, నక్క కిషోర్‌బాబులను శుక్రవారం రాత్రి అరెస్టు చేశారు. చీకట్ల సతీష్‌ను జంగారెడ్డిగూడెం పోలీసులు వేరే కేసులో అరెస్టు చేసి జైలుకు పంపినట్లు తెలిపారు. వీరిని కోర్టులో హాజరుపరుస్తామని తెలిపారు. నిందితులను అరెస్ట్ చేసిన సిఐ, ఎస్ఐ, సిబ్బందిని ఎస్‌పి అభినందించారు.

మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - ముమ్మిడివరం

అప్పు ఇప్పించిన విషయంలో మధ్యవర్తిగా ఉన్న వ్యక్తి తీవ్ర మనస్తాపానికి గురై గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం. తిల్లమ్మ చెరువుకు చెందిన మెల్లం సాయిబాబు(33) ష్యూరిటీగా ఉండి తన స్నేహితుడికి రూ.15 లక్షలు అప్పు ఇప్పించాడు. అప్పు కట్టకపోవడంతో సాయిబాబుపై ఒత్తిడి పెరింది.తనకు సంబంధం లేదని అప్పు తీసుకున్న వ్యక్తి నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. ఈ నెల 14వ తేదీ రాత్రి అప్పు తీసుకున్న వ్యక్తి ఇంటి వద్ద సాయిబాబు గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు .అపస్మారక స్థితిలో ఉన్న సాయిబాబును కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో శనివారం మరణించాడు. ఈ మేరకు ఎస్ఐ డి.జ్వాలా సాగర్ కేసు నమోదు చేశారు.

గోదావరిలో మునిగి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

గోదావరిలో స్నానానికి దిగిన వ్యక్తి ప్రమాదవశాత్తూ నీట మునిగి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇవి.. నగర పంచాయతీ పరిధిలోని క్రాప చింతలపూడికి చెందిన మాదాల వెంకటేశ్వరరావు(57) గురువారం మురమళ్లలో గోదావరి నదిలో స్నానానికి వెళ్లాడు. ప్రమాదవశాత్తూ నీట మునిగి మృతి చెందాడు. అతని మృతదేహం శనివారం అన్నం పల్లి పంచాయతీ పరిధిలోని లక్ష్మీదేవి లంక వద్ద గోదావరిలో లభ్యమైంది. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ డి.జ్వాలాసాగర్ తెలిపారు.

మోటార్ సైకిల్ చోరీ

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మోటార్ సైకిల్ చోరీ ఘటన పై బాధితుడు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ముమ్మిడివరం పోలీసులు తెలిపారు. వివరాల ప్రకారం నగర పంచాయతీకి చెందిన చెందిన టిడిపి నాయకుడు విళ్ళ వీరాస్వామి నాయుడు శుక్రవారం రాత్రి అన్నా క్యాంటీన్ వద్ద మోటార్ సైకిల్ పార్క్ చేసి లోపలికి వెళ్లాడు. ఆయన తిరిగి వచ్చేసరికి అతని మోటార్ సైకిల్ చోరీ కి గురైందని వీరాస్వామి నాయుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఎస్ఐ డి జ్వాలా సాగర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ట్రావెల్స్ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - పెరవలి

ట్రావెల్స్ బస్సు ఢీకొనడంతో మండలంలో నల్లాకులవారిపాలెం గ్రామానికి చెందిన నల్లాకుల వెంకటనరసయ్య(48) మృతి చెందాడు. ఎస్ఐ ఎం.వెంకటేశ్వరరావు తెలిపిన విరవాల మేరకు వెంకటనరసయ్య శనివారం ఉదయం 6 గంటల సమయంలో జాతీయ రహదారిపై టీ కొట్టు వద్దకు టీ తాగేందుకు నడుచుకుని వెళ్తున్నాడు. ఈ సమయంలో తణుకు వైపు నుంచి రావులపాలెం వైపు వెళ్తున్న ప్రయివేటు ట్రావెల్స్ బస్సు అతన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో నరసయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. అతని భార్య కనకదుర్గ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు

ట్రాక్టర్ తిరగబడి వ్యక్తి మృతి

రౌతులపూడి : మండలంలోని బంగారియ్యపేట గ్రామంలో ఇటుకలబట్టిలో ట్రాక్టర్‌తో మట్టిని తొక్కుతుండగా ట్రాక్టర్ అదుపుతప్పి తిరగబడటంతో పబ్బిరెడ్డి శ్రీనుబాబు(38) శనివారం మృతి చెందాడు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ ఐ వెంకటేశ్వరరావు తెలిపారు. ఇటుక బట్టి యజమాని డిబిడి.కృష్ణార్జున్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

2,400 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

పెద్దాపురం : సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 2400 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సిఐ కెవివిడి అర్జునరావు తెలిపారు. మండలంలోని తిరుపతి, జగ్గంపేట మండలం మామిడాడ గ్రామాల్లో దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో భాగంగా సారా కేసుల్లో 10 మంది పాత ముద్దాయిలను బైండోవర్ చేసి పెద్దాపురం తహశీల్దార్ కోర్టులో హాజరు పరిచామన్నారు.

ప్రజల ఆశలపై నీళ్లు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వహిస్తున్న తొలి బడ్జెట్ సమావేశాలు జిల్లా వాసులను నిరాశ పరిచాయి. గత వైసిపి ప్రభుత్వం ఆర్థిక అరాచకాలకు పాల్పడిదంటూ 2024 ఎన్నికల ప్రచారంలో కూటమి నేతలు ఎండగట్టారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుతామంటూ అనేక హామీలు గుప్పించిన విషయం విధితమే. సూపర్ సిక్స్ పథకాల పేరు చెప్పి ప్రజలను ఆశల పల్లకి ఎక్కించారు. తాజా బడ్జెట్‌లో ఆ పథకాలకూ నిధుల కేటాయింపులకు పొంతనే లేదంటూ విశ్లేషకులు విమర్శలు గుప్పించారు. ఆద్యంతం ఎంఎల్ఎలు తమ అధినేత ఘనతను కీర్తించడంతో పాటు గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించడం పరిపాటి గామారింది. వ్యవసాయం ప్రధాన ఆధారమైన ఈ జిల్లాలోని సాగునీటి వనరుల కోసం రూ.50 కోట్లు మాత్రమే కేటాయింపులు చేసి ప్రభుత్వం చేతులు దులుపుకుంది. గత ప్రభుత్వమూ రూ.80 కోట్లు కేటాయించిన విషయం విధితమే. ఆచరణలో కేటాయించిన నిధులు సైతం వెచ్చింకపోవటంతో కాల్వల పూడిక తీతలకు సైతం నోచుకోలేదు. ఆధునికీకరణ ఊసే లేదు. అదే విధంగా కోనసీమ రైల్వే లైన్‌కు సైతం నిరాశ తప్పలేదు. కీలకమైన కోటిపల్లి - నర్సాపురం రైల్వే లైను పూర్తి కావడం కోసం కోనసీమ ప్రజానీకం ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లేసింది. ప్రజల ఆకాంక్షలకు తగినట్లుగా ప్రభుత్వం స్పందించకపోతే గత ప్రభుత్వానికి పట్టిన దుస్తితి తప్పదనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోంది.

జోరుగా ప్రజాపోరు

పెరుగుతున్న అధిక ధరలకు వ్యతిరేకంగా, మహిళలు, బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలకు వ్యతిరేకంగానూ, జమిలి ఎన్నికలను నిరసిస్తూ సిపిఎం చేపట్టిన చేపట్టిన ప్రజాపోరు ఊపందుకుంది. ఈ వారంలో పట్టన కేంద్రాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములై పాలకులపై తమ నిరసనను వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలను నిర్వహించి పాలకుల వైఫల్యాలను ఎండగట్టడంతో పాటు ప్రజల గొంతుకై సమస్యలను వెలుగెత్తేందుకు సిద్ధమైంది. ప్రజలు భాగస్వాములై తమ మద్దతు తెలుపుతున్నారు. మరోవైపు జమిలి ఎన్నికల పేరుతో రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేందుకు జరుగుతున్న ప్రయత్నాన్ని ప్రజలకు వివరిస్తూ ప్రజాపోరు ముందుకు సాగింది.

పిడిఎఫ్ అభ్యర్థి గోపిమూర్తి నామినేషన్‌కు బ్రహ్మరథం

ఉపాధ్యాయ ఎన్నికలలో పిడిఎఫ్ తరుపున పోటీ చేస్తున్న బొర్రా గోపి మూర్తి నామినేషన్‌కు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు బ్రహ్మరథం పట్టాయి. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలలో ఇప్పటి వరకూ పిడిఎఫ్ విజయ ఢంకా మోగించిన విషయం విదితమే. గెలిచిన అనంతరమూ ఉపాధ్యాయులు, పట్టభద్రుల గళం శాసన మండలిలో విన్పించడంతో పాటు ప్రజా సమస్యలను పరిష్కార దిశగా విశేష కృషి చేశారు. ఈ ఒరవడికి కొనసాగించేందుకు పిడిఎఫ్ అభ్యర్థులు మరోసారి సమాయత్తం అయ్యారు. ఈ సందర్భంగా అభ్యర్థి గోపిమూర్తి కోసం భీమవరం నుంచి చేపట్టిన భారీ ర్యాలీ ఉమ్మడి జిల్ల కేంద్రమైన కాకినాడ కలెక్టరు కార్యాలయం వరకూ జరిగింది. 2017 నుంచి 13 మంది ఎంఎల్‌సిలు 23 సార్లు గెలిచిన ఘన చరిత్ర పిడిఎఫ్‌కే సొంతం. ప్రజా ఉద్యమాలలో కీలకంగా వ్యవహరించిన వారే అభ్యర్థులుగా నిలిచి, ఎన్నికలలో గెలిచి శాసన మండలిలో సైతం తమ గళం విన్పించి గత వాణిని వినిపించారు. అదే ఒరవడిని కొనసాగిస్తామంటూ గోపిమూర్తి తాజా ఎన్నికల బరిలో నిలిచారు.

ఆందోళనలు తీవ్రతరం

ఉద్యోగ సంఘాల ఆందోళనలు మిన్నంటుతున్నాయి. కాకినాడలో క్లాప్ డ్రైవర్లు చేపట్టిన ఆందోళనలు 23వ రోజుకు చేరుకున్న విషయం విధితమే. అయితే పాలనా యంత్రాంగం ఇప్పటికీ స్పందించకపోవటం నిర్లక్ష్యాన్ని దర్పణం పడుతోంది. మరోవైపు ఆశా కార్మికులు, విద్యార్థి సంఘాలు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలకు పిలుపునివ్వటంతో వాతావరణం వేడెక్కింది. మరోవైపు వేతన బకాయిలు కోసం 104 ఉద్యోగులు చేపట్టిన ఆందోళనలు కొనసాగుతున్నాయి. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలంటూ 108 ఉద్యోగులు చేపట్టిన ఆందోళనలు పతాక స్థాయికి చేరుకున్నాయి. సమ్మెలోకి సైతం వెళ్లేందుకు సంసిద్ధమవటంతో ఆపద్భాందవికే ఆపద రానుంది. ఈ నేపథ్యంలో పాలనా యంత్రాంగం చొరవ తీసుకుని ఉద్యోగ సంఘాల సమస్యలు పరిష్కరించాల్సిన అవసరం ఉంది. లేని పక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని సుస్పష్టం.

గ్రంథాలయాల్లో వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా కపిలేశ్వరపురం శాఖా గ్రంథాలయంలో శనివారం గ్రంథాలయ అధికారి డి.శివకుమారి ఆధ్వర్యంలో జూనియర్స్, సీనియర్స్ విభాగంలో పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. **అల్లవరం:** గ్రంథాలయ అధికారి పి.సత్య నారాయణ ఆధ్వర్యంలో శనివారం గోడి గ్రంథాలయంలో గ్రంథాల ఉద్యమ కారులు రంగనాథన్ పోతూరి, నాగ భూషణం, అయ్యంకి వెంకటరమణయ్య శనివారం చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గోడి జెడ్‌పి హైస్కూల్ విద్యార్థులకు జూనియర్స్, సీనియర్స్ విభాగంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

పత్రికా ప్రకటన

తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి అర్బన్ బొమ్మూరు గ్రామ కాపురస్తులు **యర్ర సత్తిరాజు** గారి కుమారుడు **యర్ర గంగాధర్** యావన్మంది ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం వెలుగుబంద గ్రామ పరిదిలోని జిరాయితీ మెరక సర్వే నెం.**573/2** పూరా ఎ.**6.58** సెంట్ల భూమిలో పడమరవైపు ఉన్న ఎ **5.38** సెంట్ల జిరాయితీ మెరక ఖాళీ నివేశత స్థలం జలదాని తాతారావు గారి వద్ద నేను పైన తెలిపి భూమికి అగ్రిమెంట్ అయి ఉన్నాను. ఈ భూమి నా స్వాధీన హక్కు భుక్తములలో కలదు. సదరు ఖాళీ స్థలమును ఇతరులు ఈ భూమి మీద నకిలీ డాక్యుమెంట్లు చేయించుకుని ఉన్నారు. ఆ డాక్యుమెంట్లు ద్వారా ఎవరైన కొనుగోలు చేసినచో అవి చెల్లనేరవు నేను తీసుకొనే సివిల్, క్రిమినల్ చర్యలకు భాధ్యులగుదురు.

యర్ర గంగాధర్
సెల్ : 9703428029

IN THE COURT OF THE 9th ADDITIONAL DISTRICT JUDGE (MACT) AT KOVVUR, W.G.DT.
M.V.O.P.No: 50/2024.

Between:
1. Avula Sirisha and others ...Petitioners.
And
1. Sri. Vasamsetti Siva Prasad and others ...Respondents.

Notice to 1st Respondent.

1st Respondent: Vasamsetti Siva Prasad, S/o. Rama Krishna, aged 32 years, Male, Rider of Motor Cycle bearing No. AP 40 AG 3631, R/o. D.No.71-12-8/1, Main Street, Swaroop Nagar, Rajahmundry City and Mandal, E.G.Dt., Rajahmundry PJCJC.

In the above matter you are the 4th Respondents and for your appearance the case was posted to **16-12-2024**. On that day you can appear on your own or through an Advocate before the Hon'Ble court at **10.30** A.M. Hence the case is decreed against you in your absence.

(Order of the Hon'Ble court)
Koduri Narasimha Rao
Advocate
Kovvur, E.G.Dt., A.P.

హైవేపై డివైడర్ ఏర్పాటు చేయాలని వినతి

ప్రజాశక్తి - ఆలమూరు

చెముడులంక సెంటర్ వద్ద 216ఎ జాతీయ రహదారిపై రాకపోకలు నిమిత్తం అధికార డివైడర్ ఏర్పాటు చేయాలని సర్పంచ్ తమ్మన శ్రీనివాసు, స్థానిక రైతులు టివిఆర్ సంస్థకు చెందిన అసిస్టెంట్ జనరల్ మేనేజర్ మూర్తి, ప్లాజా మేనేజర్ వెంకట్రావు, హైవే అధికారులకు వినతి పత్రం అందజేశారు. అయితే తాత్కాలికంగా ఏర్పాటు చేయబడ్డ డివైడర్ కారణంగా చెముడులంక సెంటర్ వద్ద జాతీయ రహదారిపై ఇటీవల అనేక ప్రమాదాలు జరిగి పలువురు ప్రాణాలు కోల్పోయారని గుర్తించిన హైవే అధికారులు ఆ మార్గాన్ని మూసివేయడానికి అక్కడికి చేరుకున్నారు. ఈ మార్గాన్ని మూయవద్దని అధికారికంగా డివైడర్ ఏర్పాటు చేయాలని ఆ గ్రామ సర్పంచ్ తమ్మన ఆధ్వర్యంలో స్థానిక రైతులు హైవే అధికారులకు విజ్ఞప్తి చేశారు. వారు సానుకూలంగా స్పందించారని, వారి తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ప్రజల సౌకర్యార్థం ఈ మార్గాన్ని మూయవద్దని కోరారు.

వన సమారాధనలా..? కుల సమారాధనలా..?

ప్రజాశక్తి - రామచంద్రపురం

కార్తీక మాసం సందర్భంగా ఉసిరి చెట్ల కింద కుటుంబంలోని సభ్యులంతా కలిసి భోజనాలు చేయడం ఆనవాయితీగా జరిగేది. కుటుంబ సభ్యులు అంతా వండుకున్న ఆహార పదార్థాలను ఉసిరి చెట్లు కిందకు వచ్చే భక్తులకు తెలిసిన వారికి పెట్టేవారు. అయితే గత కొన్నేళ్లుగా ఈ విధానం మారుతూ వస్తోంది. వన సమారాధన ఆయా కులాలు రాజకీయాలలో బలోపేతం చేయడానికి కుల సమారాధనలుగా వీటిని విభజించారు. గత పదేళ్లుగా ఆయా కులాలు తమ తమ కులాల పేరుతో కార్తీక వన సమారాధన చేస్తూ ఎన్నికలలో కుల బలాన్ని చాటుకునేందుకు వీటిని వినియోగించుకోవడం పరిపాటిగా మారింది. కాపు సమారాధన, కమ్మ సమారాధన, శెట్టిబలిజ సమారాధన, మాలల సమారాధన, రజకుల వన సమారాధన ఇలా అన్ని కులాలను వన సమారాధనల పేరుతో ఏకం చేస్తూ ఎన్నికల సమయంలో ఓటింగ్ కు వీటిని వినియోగించుకోవాలని ఉద్దేశంతో ఖర్చుకి వెనకాడ కుండా వన సమారాధనలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. ఇటీవల వీటిలో మరింత లోతుగా రాజకీయాలు చోటు చేసుకుంటూ కులాల్లోనే ఆయా పార్టీలు వన సమారాధనలు ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగా ఒకే కులంలో ఉన్న వారంతా ఆయా పార్టీలు ఏర్పాటు చేస్తున్న వన సమారాధనలకు హాజరు కావడం విశేషం. ప్రస్తుతం రాష్ట్రంలో నువ్వా నేనా అన్న రీతిలో ఉన్న టిడిపి, వైసిపిలు ఒకే కులంలో ఉన్న వ్యక్తులను టిడిపి వన సమారాధనగాను, వైసిపిలో కొనసాగుతున్న అదే కులానికి చెందినవారు మరో సమారాధనగాను ఏర్పాటు చేయడం విశేషం.

ఘనంగా సాయి వీరభద్ర స్వామి ఆలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి - మామిడికుదురు

అప్పనపల్లిలో సాయి వీరభద్రస్వామి ఆలయ 12వ వార్షి కోత్సవం తులా గోపాలకృష్ణ, నాగ సూజ్యా వతి దంపతుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమ ంలో ఏడిద వెంకటనారాయణ విజయ కనకదుర్గ దంపతులు, కంకిపాటి హేమంత్ నాగేంద్ర రాజేశ్వరరావు తదితరులు కర్తలుగా పాల్గొని సహస్ర బిల్వార్చన పూజలు నిర్వహించారు. పలువురు దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు

ఆలయం వద్ద ప్రత్యేక పూజలు

మండపేటను 'తూర్పు'లో విలీనం చేయాలి: వేగుళ్ల

ప్రజాశక్తి- మండపేట

మండపేట నియోజకవర్గాన్ని రాజమహేంద్రవరం కేంద్రంగా ఏర్పాటు అయిన తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేయాలని మండపేట ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. శాసనసభ సమావేశాలలో శనివారం జీరో అవర్‌లో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జిల్లాలు పునర్విభజన చేపట్టారన్నారు. అప్పట్లో మండపేటను అమలాపురం కేంద్రంగా ఉన్న డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఏర్పాటు చేశారన్నారు. దీంతో ప్రజలు దీనిపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారన్నారు. వైసిపి, టిడిపి, బిజెపి, జనసేన, కమ్యూనిస్టులు అన్ని పార్టీలు కలిసి అమలాపురంలో విలీనానికి తీవ్రంగా వ్యతిరేకించారని పేర్కొన్నారు. రాజమహేంద్రవరం అయితే కేవలం 18 కిలోమీటర్లు చేరుకోవచ్చని తెలిపారు.

ఎంఎల్ఎ వేగుళ్లను కలిసిన తూర్పు కార్పొరేషన్ డైరెక్టర్

ప్రజాశక్తి - మండపేట

రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన గడి సత్యవతి, రాంబాబు దంపతులు శనివారం మండపేట టిడిపి కార్యాలయంలో ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ వేగుళ్లను దుశ్శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, కర్రి తాతరావు, జక్కా వెంకన్న, వలపుదాసు అరుణ్ కుమార్, తదితర్లు పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అంగర గ్రామపంచాయతీ కార్యాలయం లో నిధులు దుర్వినియోగం అయ్యాయని అందిన ఫిర్యాదు పై ఇంచార్జ్ డిఎల్‌పిఒ ఐదం రాజు శనివారం విచారణ చేపట్టారు. గత 2021 నుంచి 2024 వరకు 15వ ఆర్థిక సంఘం నిధులు సుమారు రూ.80 లక్షలు, పంచాయతీ ఆదాయం సుమారు రూ.కోటి సక్రమంగా వినియోగించకుండా అవకతవకలకు పాల్పడ్డారంటూ గ్రామ ఉపసర్పంచ్ యర్ర వీరన్న బాబు కలెక్టర్ కార్యాలయం ,పంచాయతీ ఉన్నతాధికారులకు, ఫిర్యాదు చేశారు. అలాగే రూ:40 లక్షలు గడపగడపకూ మన ప్రభుత్వం నిధులు సర్పంచ్, కార్యదర్శులు, దుర్వినియోగం చేశారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు . దీనిపై ఇంచార్జ్ డిఎల్‌పిఒ ప్రాథమిక విచారణ చేసి వివరాలను సేకరించారు. త్వరలో కమిటీ వేసి దర్యాప్తు చేస్తామని, నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు.

మందేశ్వరస్వామి ఆదాయం. రూ.1,75 లక్షలు

ప్రజాశక్తి - కొత్తపేట

మందపల్లిలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానం రోజు ఆదాయం రూ.1.75 లక్షలు శనివారం లభించింది. శనివారం తైలాభిషేకములు ద్వారా రూ.1,29,235, హైదరాబాద్‌కు చెందిన ఉషోదయ ఎంటర్‌ప్రైసెస్ లిమిటెడ్ యం డి రూ.10116, దొడ్డనపూడికి చెందిన కొల్లి సుబ్బారావు అన్నదానం నిమిత్తం రూ.10116 విరాళంగా అందజేశారు. అన్న ప్రసాదం విరాళాలుగా రూ.46056 లు మొత్తం వెరసి రూ.1,75,291 ఆదాయం వచ్చినట్టు ఉప కమిషనర్ మరియు ఇఒ నల్లం సూర్య చక్రధర రావు తెలిపారు

బాలబాలాజీ ఆలయానికి రూ.3.16 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి ఆలయానికి శనివారం వివిధ సేవల ద్వారా రూ.3,16,263 ఆదాయం లభించిందని ఆలయ సహాయ కమీషనర్ ఎం సత్యనారాయణ రాజు తెలిపారు. ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాణిజ్య బ్యాంకులకు సమాంతరంగా సహకార వ్యవస్థ

ప్రజాశక్తి - ఆలమూరు

వాణిజ్య బ్యాంకులు అందించే అన్ని రకాల సేవలతో సమాంతరంగా సహకార వ్యవస్థ పని చేయాలని డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసర్ రాధాకృష్ణ సూచించారు. సహకార సంఘ వారోత్సవాలలో భాగంగా ఆలమూరు సహకార సంఘం వద్ద జెండా ఆవిష్కరించి, అనంతరం ఉద్యోగులతో శనివారం సమీక్ష నిర్వహిం చారు. బ్యాంకులు అందించే సేవలతో పాటు మీ సేవ కేంద్రాల ద్వారా అందించే సేవలను కూడా రైతులకు అందుబాటులోనికి సహకార సంఘాలు తీసుకురావాలని ఆయన కోరారు. సహకార వ్యవస్థను పటిష్టం చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించిందని అన్నారు. దీనిలో భాగంగా సహకార వ్యవస్థ పటిష్టం కోసం అనేక ప్రోత్సాహకాలను అందిస్తుందని చెప్పారు. సహకార సంఘాల ద్వారా రైతులకు రుణాలు మంజూరు చేసే సమయంలో వారు తీసుకొచ్చిన పత్రాల ఆధారంగా రుణాలు మంజూరు చేయకుండా ఆస్తులను భౌతికంగా పరిశీలించి రుణాలు మంజూరు చేయడం సరైన విధానం అని సహకార ఉద్యోగులకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రామదాసు కోఆపరేటివ్ సహకార వ్యవస్థ అధ్యాపకులు, సహకార వారోత్సవ జిల్లా ఇంఛార్జి ఆది మూలం వెంకటేశ్వరరావు, పిఎసిఎస్ పర్సనల్ ఇంఛార్జ్ డి.రాంబాబు, ఆలమూరు, మండపేట, కపిలేశ్వరపురం డిసిసిబి బ్యాంకు మేనేజర్లు, సూపర్‌వైజర్లు, సిఇఒలు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా సంరక్షణపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండలంలోని టేకి జెడ్పి ఉన్నత పాఠశాలలో అంగర ఎస్ ఐ రవికుమార్ ఆధ్వర్యంలో శనివారం మహిళా సంరక్షణ పై విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవికుమార్ గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఇవ్ టీజింగ్, సైబర్ క్రైమ్, పోక్సో యాక్ట్, చైల్డ్ మ్యారేజ్ స్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ,ఉపాధ్యాయ సిబ్బంది, టేకి ,అంగర, పడమర ఖండ్రిక ,మహిళా పోలీసులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గోదావరికి పున్నమి హారతి

ప్రజాశక్తి కె.గంగవరం

మండలంలో కోటిపల్లి గౌతమి గోదావరికి కార్తీక పౌర్ణమి సందర్భంగా పున్నమి హారతి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎక్కడ గల మాన్‌సాస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పున్నమి హారతి కార్యక్రమంలో కోటిపల్లి దేవస్థానం అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ముందుగా గోదావరి మాత పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. అనంతరం గోదావరి మాతకు చీర, పూలు కుంకుమ గాజులు సమర్పించి పున్నమి హారతి కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పాల్గొన్నారు.

కేన్సర్ స్క్రీనింగ్‌పై ఇంటింటా సర్వే

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 6 సచివాలయాల్లో క్షేత్రస్థాయి సిబ్బంది శనివారం కేన్సర్ స్క్రీనింగ్‌పై ఇంటింటా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అంగర పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ పిఎంఎస్‌డి రత్నకుమారి ఆధ్వర్యంలో పిహెచ్‌సి క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శిస్తున్నారు. 18 సంవత్సరముల పైబడిన వారికి ఇంటి వద్దనే కేన్సర్‌పై స్క్రీనింగ్ చేసి అనుమానితులను ప్రభుత్వ ఆసుపత్రికి పంపిస్తున్నారని అన్నారు. అనుమానం ఉన్న వారికి చికిత్స అందజేస్తారన్నారు. దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలని డాక్టర్ రత్నకుమారి కోరారు. కార్యక్రమములో ఎంపిహెచ్‌ఇఒ జె. మల్లికార్జునుడు, హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావు, ఎంఎల్‌హెచ్‌పిలు, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

18న డిఎస్‌పి నోటిఫికేషన్ విడుదల కోసం ధర్నా

ప్రజాశక్తి - అమలాపురం

డిఎస్‌సి నోటిఫికేషను ఏ విధమైన జాప్యం చెయ్యకుండా వెంటనే విడుదల చేయాలని ఈ నెల 18న కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిరసన ధర్నా కార్యక్రమానికి జిల్లా మాల మహానాడు పిలుపు నిచ్చింది. వీరికి మద్దతు గా ఎయు పూర్వ విద్యార్థుల సంఘం, విసికె పార్టీ, బిఇడి అసోసియేషన్, ప్రయివేటు టీచర్స్ అండ్ లెక్చరర్స్ యూనియన్ తో పాటు వివిధ ప్రజా సంఘాలు సంపూర్ణ మద్దతును తెలిపాయని నిరసన ధర్నా కు ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు జల్లి శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలియజేసారు. బియడ్, డియడ్ అభ్యర్థులు పాల్గొనాలని కోరారు.

సత్యనారాయణ మృతి తీరని లోటు

ప్రజాశక్తి - మామిడికుదురు

పాశర్లపూడి సొసైటీ మాజీ ఛైర్మన్, వైసిపి నాయకులు యువివి.సత్యనారాయణ మృతి పార్టీకి తీరని లోటని జెడ్‌పి ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ పేర్కొన్నారు పాశర్లపూడిలో శనివారం సత్యనారాయణ సంస్మరణసభ లో ఆయన పార్టీ శ్రేణులతో పాల్గొన్నారు. యువివి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సంస్మరణ సభలో మాజీ ఎంఎల్ఎ పాముల రాజేశ్వరి దేవి, ఎఎంసి మాజీ ఛైర్మన్ జక్కంపూడి తాతాజీ, మాజీ సర్పంచ్ కొనుకు నాగరాజు, ఎంపిటిసి సభ్యుడు నెల్లి దుర్గాప్రసాద్, తోరం భాస్కర్, పిల్లి శ్రీనివాస్, కుసుమ శివకుమార్ తదితరులు పాల్గొని సత్యనారాయణ మృతికి సంతాపం వ్యక్తం చేశారు. సత్యనారాయణ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు

రామ్మూర్తినాయుడు మృతికి సంతాపం

ప్రజాశక్తి - రామచంద్రపురం

సిఎం చంద్రబాబు సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు మృతికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శనివారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. రామ్మూర్తి నాయుడు మృతి పార్టీకి, చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు తీరని లోటన్నారు. **కొత్తపేట** :మాజీ ఎంఎల్ఎ, పారిశ్రామికవేత్త నారా రామ్మూర్తి నాయుడు మృతికి ఎంఎల్ఎ బండారు సత్యానందరావు సంతాపం తెలిపారు. శనివాం ఎంఎల్ఎ బండారు మాట్లాడుతూ రామ్మూర్తి నాయుడు స్నేహశీలి అని, ఆయన మృతితో మంచి మిత్రుని కోల్పోయామన్నారు. రామ్మూర్తి నాయుడు ㇰటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్
(A Government undertaking sponsored by Union Bank of India)
డోర్ నెం. 6-418, అరవింద్ నగర్, మోరంపూడి, రాజమండ్రి రూరల్, తూ॥గో॥జిల్లా

మోరంపూడి శాఖ - బంగారు నగల వేలం ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మా శాఖలో తీసుకున్న ఋణములు ఎన్ని విధములుగా మీకు సమాచారం పంపిననూ దిగువ తెలిపినవారు తమ బాకీలను చెల్లించియుండలేదు. ఋణం చెల్లించవలసిన కాలం గడిచినందున ప్రధాన కార్యాలయం వారి ఉత్తర్వుల మేరకు సదరు బంగారు నగలను **ది. 29-11-2024 శుక్రవారం మ॥ గం॥ 3.00లకు** ఈ మోరంపూడి శాఖ ఆవరణలో బహిరంగ వేలం వేసి వారి పేరునున్న బకాయిలు జమ కట్టుకొనుటకు నిర్ణయించడమైనది. వేలములో పాల్గొనదలచినవారు ది. 29-11-2024 మ॥ గం॥ 1.00 లోపు రూ. 5,000/- అడ్వాన్సుగా చెల్లించవలయును. ఎట్టి కారణము చూపకనే వేలమును రద్దు చేయుట గాని, వాయిదా వేయుట గాని బ్యాంక్ వారికి పూర్తి అధికారం కలదు. వేలం వేసిన బకాయిలు రద్దు కాని యెడల వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును. మరియు వేలం తదితర ఖర్చులు వారి ఖాతాలకు వ్రాయబడును. ఈదిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలం వర్తిస్తుంది. నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరిగా తెలియజేయడమైనది.

మోరంపూడి శాఖ, తూర్పుగోదావరి జిల్లా, వేలం తేది: 29-11-2024 సమయం గం॥ 3.00లకు

క్ర.సం.	అప్పు ఖాతా నెం.	ఋణగ్రహీత పేరు, చిరునామా	నికర తూకం గ్రా॥
1.	718030100070608	షేక్ ముంతాజ్ బేగం	39.100
2	718030100077319	గుమ్మిడి నాగమణి	23.800
3	718030100075357	గుమ్మిడి నాగమణి	10.000

మోరంపూడి
17-11-2024
బ్రాంచి మేనేజర్
చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, మోరంపూడి, సెల్: 9100903271

ప్రకటన

ది. 15-11-2024 నాడు శ్రీమతి సాగి అమృతవల్లి W/o. సాగి కుమార్ (లేటు) మరియు సాగి సర్వజ్ఞ D/o. సాగి కుమార్ (లేటు) ఎదుర్లంక నుండి విశాఖపట్నం ప్రయాణించుచుండగా, వారికి చెందిన డాక్యుమెంట్లుతో కూడిన బ్యాగ్గు ఒకటి పడిపోయినది. అందులో సాగి కుమార్ గారికి చెందిన (SRO, ఆనందపురంలో రిజిస్టరు కాబడిన) దస్తావేజు నెం. 1216/2015 మరియు దానికి లింకు డాక్యుమెంటు ముదునూరి జయచంద్ర రాజు కి చెందిన (SRO, భీమిలిలో రిజిస్టరు కాబడిన) దస్తావేజు నెం. 1747/2005 మరియు సాగి కుమార్ పేరున ఉన్న (SRO, ద్వారక నగర్‌లో రిజిస్టరు కాబడిన) దస్తావేజు నెం. 2731/2006 పైన ఉదహరించిన మూడు దస్తావేజులు పోయినవి. ఎవరికైనా ఈ దస్తావేజులు దొరికినచో వాటిని వెంటనే 8074256283 కు ఫోన్ చేసి సమాచారం అందజేయగలరు. సదరు దస్తావేజులపై ఇతర వ్యక్తులు ఎవరైనా ఎట్టి లావాదేవీలు జరిపినను మేము బాధ్యులం కాము. పూర్తి హక్కులు సాగి కుమార్ కు వారసులమైన సాగి అమృతవల్లి మరియు సాగి సర్వజ్ఞ లకు మాత్రమే ఉన్నవని తెలియజేయడమైనది.

సాగి అమృత వల్లి మరియు సాగి సర్వజ్ఞ
డోర్ నెం. 2-58A, మెయిన్ రోడ్,
ఎదుర్లంక, ఐ.పోలవరం మండలం
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా - 533464
ఫోన్: 8074256283

IN THE COURT OF II ADDITIONAL DISTRICT JUDGE: M.M.DISTRICT AT :: MEDCHAL
O.S.No. 5 OF 2024

Between:
Smt. Madhuri Dilip Shahu,
Rep. by her GPA Holder Sri. Subham Sahoo ...Plaintiff
And
Vijay Kumar & others ...Defendants

To,
131. Medisetti Ram Babu S/o. M.Venkata Ramana, R/o. 3-22, Gurajanapalli village, Karapa Mandal, East Godavari District, A.P.
Defendants 131

Please take Notice that my Client Smt. Madhuri Dilip Shahu, W/o. Late. Papalal Sahu @ Devi Singh, Rep. by her GPA Holder Sri. Subham Sahoo has filed the above suit against Vijay Kumar & 175 other Defendants including you on file of the Hon'ble II Additional District Judge, M.M.District, at Medchal vide O.S.No. 5/2024 seeking Partition and separate possession of her half share in respect of the Suit Schedule Property i.e, land admeasuring Ac. 5-35 Guntas or 28,435 Sq. yards in Survey Nos. 206, 207, 208, situated at Mallampet village, the then Quthbulapur Mandal, R.R.District, now comes under Dundigal Municipality, Dundigal- Gandimaisamma Mandal, Medchal-Malkajgiri District which is bounded by North: Dry lands in Survey No. 211, 212, 205, 200, South: Neighbors land, East:Dry lands in Survey No. 198 and East: Dry lands in Survey No.209 along with an Interim Application vide I.A.No.106/2024 filed under Order 39 Rule 1 & 2 R/w Section 151 of CPC seeking grant of Ad-Interim Injunction restraining the Defendants from selling or transferring the Suit Schedule Property to third parties pending disposal of the above suit and the same is posted to 26-11-2024 for your appearance. Inspite of this notice if all of you fail to attend before the above mentioned court on 26-11-2024 at 10.30 A.M, all of you will be set ex-party and the Hon'ble Court will be pleased to pass appropriate orders as per the material available on record.

//BY ORDER OF THE COURT//
D. RAJA AMARESH
Advocate
 # Mulgi No. 14, Maheshwari Chambers, Somajiguda, Hyderabad Cell: 9346921735

వేలం ప్రకటన

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో (సీనియర్ డివిజన్)
ఇ.పి.నెం. 64/2017
ఓయస్.నెం.263/2012

బిట్వీన్:
శ్రీ విజయదుర్గ ఫైనాన్స్, నిడదవోలు, మేనేజింగ్ పార్టనర్, రిప్రజెంటెడ్/ఇట్స్ శ్రీ కొనిజేటి వెంకట సుబ్బారావు, తండ్రి బాల కొండయ్య, బిజినెస్, డోరు నెం.7-1-8/1, గణపతి సెంటర్, నిడదవోలు, తూ.గో.జిల్లా

డి. హెచ్.ఆర్/పిటీషనరు/వాది
మరియు

1. గుంటూరు సామ్రాజ్యం(డైడ్)
2. గుంటూరు సత్యన్నారాయణ రెడ్డి, తండ్రి (లేటు) సుబ్బారెడ్డి, పురుషుడు, రిటైర్డ్ ఉద్యోగి, వయస్సు 70 సం॥లు, కుమ్మర్లవీధి, నిడదవోలు (గ్రామము/మండలము)
3. గుంటూరు శ్రీనివాసులు రెడ్డి, తండ్రి సత్యన్నారాయణ రెడ్డి, పురుషుడు, లారీ డ్రైవర్, వయస్సు 45 సం॥లు, కుమ్మర్లవీధి, నిడదవోలు గ్రామము / మండలము.
4. గుంటూరు తిరుమలరెడ్డి, తండ్రి సత్యన్నారాయణ రెడ్డి, పురుషుడు, ప్రైవేటు ఉద్యోగి, వయుస్సు 46 సం॥లు, కుమ్మర్లవీధి, నిడదవోలు (గ్రామము/మండలము).

జె.డి.ఆర్.లు/రెస్పాండెంట్లు/ప్రతివాదులు

పై నెంబరు దావా డిక్రి వసూలు నిమిత్తం శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారము జెడిఆర్‌లు తాలూకు ఈ క్రిందిషెడ్యూలు దాఖల స్థిరాస్థిని ది.**19-12-2024**వ సం॥ము తేదీన పై కోర్టు వారి ఎదుట వేలం నిర్వహించబడును. కావున పాడుకొనదలచిన వారు మిగిలి వివరములకు పై కోర్టు నాజర్ గారి వద్ద గాని, డిహెచ్‌ఆర్ తరుపు అడ్వకేటు గారి వద్ద తెలుసుకొనవలెను.

షెడ్యూల్డు ఆస్థి

గతంలో పశ్చిమ గోదావరి జిల్లా, ప్రస్తుతం తూ॥గో॥జిల్లా నిడదవోలు సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫిసులో చేరిన నిడదవోలు మండలము, నిడదవోలు మునిసిపల్ ఏరియా, నిడదవోలు గ్రామము తాలూకు, ఆర్.యస్.నెం.**335** రుకు డోరు నెం. **7-1-8/2**రులో చ.గ.**226** లలో పడమర వైపు చ.గ.**76 1/2** స్థలము అందులో నిర్మించిన గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి ఫ్లోర్ డాబా ఇంటికి హద్దులు.

తూర్పు : అ.55లు తెలగారెడ్డి పద్మావతి గారి తనఖా వ్రాయించుకొన్న షెడ్యూలు ఆస్థి
దక్షిణం : అ 12.5లు మల్లవరపు వెంకటేశ్వరరావు గారి స్థలం.
పడమర : అ 55లు తాటి సత్యన్నారాయణ గారి స్థలం,
ఉత్తరం : అ 12.5 లు మునిసిపల్ సిమెంటు రోడ్డు

ఈ హద్దుల మధ్య చ.గ.**76 1/2** స్థలం అందులో నిర్మించిన గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి ఫ్లోర్ తలుపులు, కిటికీలు, ద్వారబంధములు, పై కప్పు ఇందలి కరెంటు సర్వీసు ఎక్విప్‌మెంట్, నీటి హక్కులు మరియు లోగడ నుండి రివాజుగా ఉండి ఉన్న సమస్త ఈజుమెంటు హక్కులతో సహా.

డిహెచ్ఆర్ విలువ : రూ, 1,50,000/-లు
అమీనా విలువ : రూ.40,00,000/-లు

ఎస్.సుబ్బారావు
కొవ్వూరు అడ్వకేటు,కొవ్వూరు
ది.16-11-2024 సెల్.9492917811